ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 20 | మార్చి | 2025 | పేజీలు: 5

## ఐటీడీఏ ఉట్నూర్ ఉద్యాన నర్సరీ

# రైతులకు వరం

### జిల్లా ఉద్యాన అధికారి సుధాకర్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** ఐటీడీఏ ఉట్నూర్ ఉద్యాన న ర్సరీ రైతులకు ఒక వరం లాం టిదని జిల్లా ఉద్యాన అధికారి సుధాకర్ అన్నారు.బుధవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఐటిడిఏ ఉద్యాన నర్సరీని ఆ దిలాబాద్ జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల శాఖ జిల్లా అధికారి సుధాకర్ సందర్శించారు.ఈ మేరకు ఉద్యాన నర్సరీలో చేప డుతున్న వివిధ రకాల పనుల గురించి ఐటిడిఏ ప్రాజెక్టు ఉ ద్యాన అధికారి (పిహెచ్ఓ) గు డిమల్ల సందీప్ కుమార్ వివ రించారు.నర్సరీలో సాగులో ఉన్న మామిడి, నిమ్మ, జామ, పుచ్చ తోటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతు లకు అవసరమైన ప్రదర్శన క్షే త్రాలు ఇక్కడ ఏర్పాటు చేసా రని ప్రశంసించారు.నర్సరీ లో పెంచుతున్న వివిధ రకాలైన మొక్కలను మామిడి, విప్ప, మునగ మొక్కలను పరిశీలిం చి వివరాలు అడిగి తెలుసు కు న్నారు. ఐటీడీఏ, ఉట్నూర్ ఉ ద్యాన నర్సరీ రైతులకు వరం అని పేర్కొన్నారు. ఉపాధి హా మీ పథకంలో భాగంగా ఏర్పా టు చేసిన నీటి కుంటలు, చెరు వులను సైతం పరిశీలించి రైతు లు ఉపాధి హామీ పథకం లో ఉన్న పథకాలను వినియో గిం చుకోవాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో ఉద్యానాధికారి క్రాంతి కుమార్, నర్సరీ సాంకే తిక అధికారిని అర్షిత, సిపిఫ్ ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి

# క్రీడల కోసం నిధులు ఇవ్వండి

### ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి) ఢిల్లీలో ఆదిలాబాద్ పార్లమెం ట్ సభ్యులు గోడం నగేష్ బుధ వారం క్రీడల డైరెక్టర్ జనరల్ ని కలిసి అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో క్రీడల అభి వృద్ధికి నిధులు మంజూరు చే యాలని విన్నవించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సానుకూ లంగా స్పందించినట్లు ఎంపీ జీ నగేష్ తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజలకు

# సమ న్యాయం అందించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఇంద్రవెల్లి, ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌ల ఆకస్మిక తనిఖీ
కేస్లాపూర్ నాగోబా ఆలయం సందర్శన
ప్రజలతో, ఆదివాసీలతో మమే కమై విధులను నిర్వర్తించాలి
పోలీస్ స్టేషన్ రికార్డులను, సిబ్బంది విధుల పరిశీలన




2



2

## జిల్లా అధికారులు రాకతో పులకించిన

# గవర్నర్ దత్తత గ్రామం బుర్కి

### అధికారులకు ఘన స్వాగతం

## రిమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగులకు

# వైద్య సేవలకు సిబ్బంది ముందుండాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** రిమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగుల కు వైద్య సేవలు అందించడం లో వైద్యులు, వైద్య సిబ్బంది ముందుండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రిమ్స్ వై ద్య కళాశాలలో బుధవారం సా యంత్రం రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ అధ్యక్ష తన అన్ని శాఖ ల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెస ర్లకు సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ రిమ్స్ ఆస్పత్రికి వచ్చే వారందరూ పేద ప్రజలే నని, పే దలను దృష్టిలో ఉంచుకొని వై ద్య సేవలు అందించాలని, ..మిగతా 2లో





## బోథ్ సాయి నగర్ కాలనీలో
# నీటి సమస్యను తీర్చండి

**బోథ్, మార్చి, 19 (ప్రజా జ్యోతి)** బోథ్ లో ని పలు కాలనీలో తాగునీటి సమస్యను అతి తొందరలో తీర్చాలని ఎంపిడిఓ రమేష్ పంచాయతీ సెక్రెటరీ అంజయ్యలకు బుధవారం బారాస నాయకులు వినతి పత్రం సమర్పించారు. దీంతో సమస్యను సానుకూలంగా విన్న అధికారులు అతి తొందరలో నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ బోథ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలక రాజు, బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మెడిచేల్మ ప్రవీణ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ డాక్టర్ స్వామి, బీసీ అధ్యక్షుడు రమణ మైనారిటీ అధ్యక్షులు రఫీ. రమేష్.రూప్ చందు సోలంకి సత్యనారాయణ యువ నాయకుడు బాపు రెడ్డి రవి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# రిమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలకు సిబ్బంది ముందుండాలి

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యంగా గైనకాలజీ డిపా ర్ట్మెంట్ లో అన్ని రకాల డెలివరీ స్ చేయాలని,రిఫరల్ లేకుండా చూడాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులకు డెలివరీ నిమిత్తం వెళ్తున్నారని, డెలివరీ కొరకు ప్ర భుత్వ ఆసుపత్రి ,రిమ్స్ కు వ చ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరం ఉన్న మ హిళలకు టుబెక్టమి చేయ డం లో ముందుండాలని తెలిపారు. అన్ని శాఖల ప్రొఫెసర్ల ను వారి వారి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఆసుపత్రిలో పే షెంట్లను చూసుకునేందుకు పే షెంట్ కేర్ లు ఉన్నారని,రోగుల కు ఎలాంటి అవసరాలు ఉన్న పేషంట్ కేర్ ద్వారానే చేయిం చాలని తెలిపారు. ఎక్స్ రే, ఈ సీజీ, స్కానింగ్, రక్త పరీక్షలు, తోపాటు అన్ని రకాల పరీక్షల కు సంబందించి ప్రొఫెసర్లు ప్ర త్యేక శ్రద్ధ వహించాలని తెలిపా రు. నర్సింగ్ కళాశాలలో ఎన్ని పోస్టులు ఖాళీలు ఉన్నాయి, ఏ ఏ పోస్టుల ఖాళీల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు ప్రిన్సి పాల్ సమాధానం ఇస్తూ ఇటీవ ల ఈ ఏడాది ఎంఎస్సీ నర్సింగ్ కొరకు అప్లై చేశామని తెలిపా రు 8 మంది స్థాఫ్ నర్సులను, టీచింగ్ ఫ్యాకల్టీ కోసం తీసుకో వడం జరిగిందని తెలిపారు. ఆర్ ఎం ఓ లు ఎంతమంది ఉన్నారు. ఏమేం పని చేస్తున్నా రు, విధులు, బాధ్యతలు,ఏంటి అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ నీ ప్రభుత్వం ఐదు ల క్షల నుంచి పది లక్షల పెంచిం దని ఆరోగ్యశ్రీలో పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ కా ర్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జ యసింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ న రేంద్ర రాథోడ్, ఆస్పత్రి సూప రిండెంట్లు డాక్టర్ అశోక్, డాక్టర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు
# సమ న్యాయం అందించాలి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆక స్మిక తనిఖీ చేసి పరిశీలిం చా రు.ఈ సందర్భంగా మొదటగా ఇరువురి పోలీస్ స్టేషన్ ల అధి కారులు జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం ప లికి, సిబ్బంది ని పరిచయం చే శారు. తదుపరి ఇరు పోలీస్ స్టే షన్ల పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న చిల్డ్రన్ పార్కులను పోలీసు కుటుంబ సభ్యులు పిల్లలు వి ని యోగించుకోవాలని తెలిపా రు. పోలీస్ స్టేషన్ లో భారీగా ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలు నమోదు కాకుండా చూ డాలన్నారు. ప్రజలకు విరివిగా సైబర్ క్రైమ్, బాల్య వివాహా లు, గంజాయి వల్ల కలిగే అన ర్థాల పై అవగాహన కార్యక్ర మాలను నిర్వహిస్తూ చైతన్య పరచాలని సూచించారు. ము ఖ్యంగా ద్విచక్ర వాహనదారుల రోడ్డు ప్రమాదాలను నివారించ డానికి యువతకు కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ని ర్వహించి రోడ్డుపై తీసుకునే జా గ్రత్తలను వివరించాలని, ప్రతి రోజు సాయంత్రం సమయంలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించాలని సూచిం చారు. గంజాయి పండించడం, సేవించడం, కలిగి ఉండడం, వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరమని, అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతా యని హెచ్చరించారు. ఆదివా సీలతో ప్రతిరోజు మమేకమైతు గ్రామాలను సందర్శిస్తూ విధుల ను నిర్వర్తించాలని సూచించా రు. తదుపరి ఆదివాసీల ఆరా ధ్య దైవం నాగోబా ఆలయాన్ని సందర్శించి పూజాది కార్యక్ర మాలను



నిర్వహించారు. మే స్రం వంశీయుల ఆచారాలను, ఆలయ చరిత్రను, ఆలయ పరి సరాలను సిబ్బందిని అడిగి తె లుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న అనవసర వాహనాలను చట్ట ప్రకారం తీసుకోవాల్సిన చ ర్యలను తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎ ఎ స్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఉ ట్నూర్ సిఐ జి మొగిలి, ఎస్సై లు డి సునీల్, మనోహర్, పి ఎస్ ఐ లు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులు రాకతో పులకించిన
# గవర్నర్ దత్తత గ్రామం బుర్కి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** గవర్నర్ దత్తత తీసుకున్న బుర్కి గ్రామం ఒక్కసారి గా పులకించింది. ఆ గ్రామాన్ని జిల్లా అధికారులు సందర్శించ డం తో ఒక్కసారిగా ఆ గ్రామ స్థులు సంబురపడి పోయారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామస్తులకు దుప్పట్లు, విద్యా ర్థులకు యూనిఫాం లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గు ప్తా లు అందజేశారు. అదిలా బాద్ రూరల్ బుర్కి గ్రామాన్ని బుధవారం జిల్లా కలెక్టర్, ఐటి డిఎ పిఓ ఖుష్బూ గుప్త లు సందర్శించారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు ఏ ర్పాటు చేసిన వాహనం లో బు ర్కి గ్రామానికి చేరుకున్నారు. గ్రామస్తులు సంప్రదాయ పద్ధ తిలో ఘనంగా స్వాగతం పలి కారు. ఈ కార్యక్రమం లో ట్రై బల్ వెల్ఫేర్ ఈఈ, డిడబ్లువో, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, ఫారెస్ట్, ఆర్ డబ్లు ఎస్, వ్యవ సాయ శాఖ ఏఓ,వివిధ ఆయా శాఖల అధికారులు, ఎంపిడి ఒ, ఎం పి , తదితరులు గ్రామం లో చేపట్టిన అభివృద్ధి పనుల తీరును కలెక్టర్ కు వివరించా రు.ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ గ్రామంలో అన్ని మౌలిక వసతులు, అభి వృద్ధికి కృషి చేయడం జరుగు తుందని, ఈ గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరి ష్కరించడం జరుగుతుందని, అంగన్వాడి భవనం, కమ్యూ నిటీ హాల్, నూతనంగా నిర్మిం చడం జరిగిందన్నారు. రహ దారి నిర్మాణానికి అంకోలీ నుం డి భుర్కి గ్రామానికి 6 కిలో మీ టర్లు ఉంటుందని, రోడ్డు నిర్మా ణం చేపట్టడం జరుగుతుంద ని, ముందుగా రెవెన్యు కు సం బంధించి 1.6 కిలో మీటర్లు బి టి రోడ్డు నిర్మాణం, తదుపరి అటవీ శాఖ అనుమతుల తో మిగితా రోడ్డు నిర్మాణం చేపడ తామని తెలిపారు. ఈ నిర్మాణ పనులు మార్చి చివరి లోగా పూర్తి చేయాలనీ ట్రైబల్ వెల్ఫే ర్ ఈఈ ని ఆదేశించారు.ఓపెన్ వెల్ కు రిటర్నింగ్ వాల్ ఏప్రిల్ 7వ వరకు పూర్తి చేయాలని ఆర్ డబ్లు ఎస్ అధికారులను ఆదేశించారు.అలాగే సోలార్ ద్వార నీటి సదుపాయం కల్పిం చడానికి సోలార్ ప్లాంట్ ఏర్పా టుకు రెడ్ సి సంస్థ



ముందుకు వచ్చిందని అన్నారు.ఐటిడిఏ ద్వారా 20 మందికి డీజిల్ ఇం జన్, స్ప్రింకర్లు, ట్రాక్టర్, క్రషర్ ఏర్పాటు చేయడం జరుగు తుందనీ ఐటిడిఏ పిఓ తెలి పారు.అంగన్వాడి ద్వారా పోష కాహారం అందించడం జరుగు తున్నదని, అంగన్వాడి టీచర్, సి ఆర్ టి తప్పనిసరిగా విధు లకు హాజరు కావాలని తెలి పారు.మారుమూల గిరిజను లు నివాసమైన బుర్కి గ్రామా న్ని గవర్నర్ దత్తత తీసుకొని ప్రణాళిక ప్రకారం గిరిజనులకు పోషకమైన ఆహారాన్ని అందిం చడానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సి ఎస్) సభ్యు లు పనిచేస్తున్నారని, వీరి ఆ ధ్వర్యంలో దుప్పట్లు, యూని ఫాం గ్రామస్తులకు, విద్యార్థు లకు కలెక్టర్, ఐటిడిఏ పీవో చే తుల మీదుగా అందించారు. అనంతరం అంగన్వాడి కేంద్రా న్ని సందర్శించి పిల్లల హాజరు శాతాన్ని, పౌష్టికాహారం అంది స్తున్న తీరును అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద సోనేరావు, గ్రామస్తు లు, తదితరులు ఉన్నారు.

# టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## ఏ ఎల్ ఎస్ బి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రాహుల్ జే వారే

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లాలో టెన్త్ పరీ క్షలు పకడ్బందీగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తవివ్వకుండా చర్యలు చేపట్టి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఏ (ఎల్ ఎస్ బి)ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాహుల్ జేవారే అన్నారు. ఈ సందర్బం గా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 తేది నుంచి జరగబో యే టెన్త్ పరీక్షలు ప్రశాంత వా తావరణంలో నిర్వహించాలని, విద్యార్థులకు వారి పరీక్ష కేంద్రా లలో తగిన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పరీక్ష కేంద్రాలలో వేసవి కాలం దృ ష్ట్యా (మంచి నీళ్లు ) తాగు నీటి సౌకర్యం కల్పించాలని అన్నా రు. ప్రతి తరగతి గదిలో ఫ్యా న్స్ ఉండే విదంగా చూడాలని, పేర్కొన్నారు.పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగ కుండా సంబంధిత అధికారుల తో మాట్లాడి పరీక్ష కేంద్రలో ఏ లాంటి అవాంతరాలు ఏర్పడ కుండా చూడాలని ఉమ్మడి జి ల్లా విద్యా శాఖ అధికారులను కోరారు.



# పేదల సంక్షేమ బడ్జెట్ ఇది

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ఆర్థిక మంత్రి, ఉప ము ఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమా ర్క బుధవారం అసెంబ్లీ లో ప్ర వేశ పెట్టిన వార్షిక బడ్జెట్ రా ష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధికి బాటలు వేస్తుంద ని, అభివృద్ధి, సంక్షేమం, సుప రిపాలన ధ్యేయంగా రూపొం దించిన సంక్షేమ బడ్జెట్ అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ పేర్కొన్నారు. బడ్జెట్ లో ప్రజా సంక్షేమం, అ భివృద్ధికి పెద్ద పీట వేశారాని అయన అన్నారు. గిరిజన సంక్షేమానికి రూ. 17169 కో ట్లు కేటాయించడం పట్ల అయ న హర్షం వ్యక్తం చేశారు. ఎస్సి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమనికి ఆశాజనకంగా నిధులు కేటా యించడం హర్షనీయమన్నా రు.



# భవిష్యత్తు లక్ష్యాలను ఎంచుకొని నిబద్ధతతో గమ్యాలను చేరాలి





**తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి**

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు**

**కుస్రం నీలాదేవి**

**రాయి గూడ లో ఘణంగా**

**పది విద్యార్థులకు వీడ్కోలు**

**అలరించిన విద్యార్థుల సాం స్కృతిక ప్రదర్శనలు**

**సిరికొండ మార్చి 19, (ప్రజా జ్యోతి)** పదవ తరగతి విద్యార్థులు త్వ రలో జరిగే పరీక్షలకు ధైర్యం గా, ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా పరీక్షలకు హాజరై మంచి మార్కులు సాధించే లక్ష్యంతో పరీక్షలు వ్రాయాలని, మంచి మార్కులు సాధించి ఉ న్నత లక్ష్యాలను ఎంచుకొని, నిబద్ధతతో గమ్యాలను చేరుకుంటూ ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుసురం నీలాదేవి అన్నారు. సిరికొండ మండలం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర రాయిగూడ లోని మంగళవారం పదవ తర గతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఇచ్చిన వీడ్కోలు కార్యక్రమానికి కుస్రం నీలాదేవి హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ స భ్యురాలు కుస్రం నీలాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి మాట్లాడుతూ మీరందరూ మీ భవిష్యత్తు లక్ష్యాలను సరిగా ఎంచుకొని నిబద్ధతతో మీ గ మ్యాలను చేరుకోవాలని సూ చించారు. తల్లి, తండ్రి త ర్వా త గురువు చాలా ముఖ్య మ ని, గురువుకి మించిన దైవం లే దని తెలిపారు. రాయి గూడ గ్రామంలో విద్యార్థులు అన్ని భాషలు మాట్లాడుతూ ఇంత మంచిగా చదువుకుంటూ ఇలా అన్ని ఆటలు, పాటలు , నృ త్యాలు చేస్తున్నారు అంటే చాలా సంతోషం గా ఉందని అన్నారు. విద్యార్థులు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ కాంక్షించారు. అనంతరం ఇంత మంచి విద్యను ఆట, పాటల ను నేర్పుతున్న ప్రధాన ఉపా ధ్యాయులు ఆత్రం భాస్కర్ ని, వారి సిబ్బందిని అభినందిం చారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల ప్రదర్శనలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా అక్కట్టుకున్నాయి. ఈ కార్యక్రమం స్థానిక ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అత్రం భాస్కర్ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఐటిడిఎ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ, ఆత్రం భాస్కర్ పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధాన ఉపా ధ్యాయులు మడావి కృష్ణ, భూ మన్న,గంగారాం, ఉత్తమ్ దాస్, నిశికాంత్, పార్థసారథి, గండి రంకుమార్, ప్రేమ్ దాస్, గ్రామ పాటేల్, పంద్రం హన్మంతరావు, పంద్రం అమృత్ రావు సార్మేడి, పంద్రం శ్రీకాంత్, దేవరి, సిడం మదన్, మహాజన్, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# దత్తత జిల్లాకు ఏవీ నిధులు?

**రాష్ట్ర బడ్జెట్‌లో ఆదిలాబాద్‌కు అన్యాయం**

**ముఖ్యమంత్రి దత్తత జిల్లా ఆదిలాబాద్‌కి, ఉప ముఖ్యమంత్రి దత్తత గ్రామం**

**పిప్రికి బడ్జెట్‌లో గుండు సున్నా**

**బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మ జర్**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** అసెంబ్లీలో బుధవారం ఆర్థిక సంవత్సరం 2025 - 26 రాష్ట్ర బడ్జెట్ లో దత్తత జిల్లాకు ఈ సారైనా ప్రత్యేక నిధులు కేటా యిస్తారని ఎదురు చూశామని, కానీ దత్తత జిల్లాకు ధనం దక్క లేదని, ఏమాత్రం నిధులు కేటా యించ లేక పోయారని, జిల్లా ప్రజలను పూర్తిగా నిరాశ పరి చారని బీఆర్ఎస్ సోషల్ మీడి యా నాయకులు మజర్ అ న్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి తీసుకున్న దత్త త జిల్లా ఆదిలాబాద్ కు అన్యా యం జరిగిందని అన్నారు. అ సెంబ్లీ ఎన్నికల సమయంలో గ త నవంబర్ 25న ఆదిలాబా ద్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్స రం కొత్త ప్రభుత్వంలో ఈ ఆది లాబాద్ జిల్లాను ఇందిరమ్మ రాజ్యం దత్తత తీసుకుంటుం దని మాట ఇచ్చి ప్రభుత్వం ఏ ర్పడి తర్వాత ఇంద్ర వెల్లి లో నాగోబా దర్శనానికి 2024 ఫి బ్రవరి 2న ముఖ్యమంత్రి హో దాలో వచ్చి ఎన్నికల సమ యంలో మాటి చ్చినామని, రే వంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా ను దత్తత తీసుకుంటాం, అభి వృద్ధి చేస్తామని తెలిపారని, కానీ



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా 2 ఆర్థి క సంవత్సరాల బడ్జెట్ లో కే ఆదిలాబాద్ జిల్లాకి మాత్రం ఒ క్క రూపాయి కూడా దక్కలేద ని మజర్ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో విద్య ఉపాధి కొరకు మంజూరు అయిన ఇం జనీర్ కళాశాల, వ్యవసాయ కళాశాల, ఐటీ టవర్ అన్ని కేసీ ఆర్ ప్రభుత్వంలోనే వచ్చాయ ని, కాంగ్రెస్ దత్తత జిల్లాను ఏం అభివృద్ధి చేసినట్టు అని ప్రశ్నిం చారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లాలో రెండు అసెంబ్లీ నియో జకవర్గాలు మాత్రమే ఉన్నా యని రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి కేటాయించి న నిధుల లాగే ఆదిలాబాద్ జి ల్లాకు కూడా మంజూరు చేసి అభివృద్ధి చేసి ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని అన్నా రు. కొడంగల్ డేవేలప్మెంట్ అ తారిటీ లాగే ఆదిలాబాద్ జిల్లా ను సైతం ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేపట్టాలని డిమాం డ్ చేశారు. ఆదిలాబాద్ ప్రజల ను ఓట్ల కోసం మాత్రమే వాడు కోకుండా కొడంగల్ ను ప్రత్యేక నిధులు మంజూరు చేసి మోడ ల్ నియోజకవర్గం చేస్తానని జీ వో నం. 14 ను విడుదల చేశా రని, మరి ఆదిలాబాద్ జిల్లాను ఎందుకు పట్టించుకోవట్లేదు అ ని ప్రశ్నించారు.

# డిసిపియు యూనిట్ బాలల వ్యవస్థ కోసం పనిచేస్తున్నది

**డిసిపియు కౌన్సిలర్ పి. పద్మ**

**ఆదిలాబాద్ టౌన్ మార్చి 19, (ప్రజా జ్యోతి)** డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అనేది బాలల వ్యవస్థ కోసం ప నిచేస్తుందని డిసిపియు కౌన్సి లర్ పి. పద్మ అన్నారు. బుధ వారం అదిలాబాద్ పట్టణంలో ని న్యూ హౌసింగ్ బోర్డ్ లోని తెలంగాణ బీసీ గురుకుల పా ఠశాల, కళాశాలలో షర్ ఎన్జీ వో ఆధ్వర్యంలో షర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ కె. వినోద్, ఫీల్డ్ సుపర్వైజర్ కిరణ్ తో కలి సి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి అతిథిగా డిసిపియు కౌన్సి లర్ పి. పద్మ హాజరై మాట్లాడా రు.బాల్య వివాహాల నివారణకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అప్పుడే పుట్టిన నవ జాత శిశువు నుంచి 18 సంవ త్సరాల లోపు ఎలాంటి సమ స్యలకైనా 1098 కు ఫోన్ చేస్తే మీ దగ్గరకు వచ్చి మీ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చే స్తామన్నారు.మీ సమస్యను చై ల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు వివ రించి న్యాయం చేసేలా చేస్తా మన్నారు. 18 సంవత్సరాల లోపు పెళ్లిళ్లు చేసుకుంటే ఇ లాంటి సమస్యలు ఎదుర్కోవా ల్సి ఉంటుందని, వాటిపై క్లు ప్తంగా వివరించారు. ఆడపిల్ల ల రక్షణ, సంరక్షణ కోసం ఒక వ్యవస్తనే పని చేస్తుందన్నారు. వారికి కోసం ప్రత్యేకంగా జేజేబీ కోర్టు, చైల్డన్, ఐసీపీఎస్, ఎన్జీ వోలు పనిచేస్తున్నామని తెలి పారు. ఆపదలో ఉన్నవారు ఎవరికి భయపడకుండా డయ ల్ 100, 181,1098కి కాల్ చే యాలన్నారు. బాలిక హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు కృషి చేస్తున్నాయని తెలి పారు.అనంతరం విద్యార్థుల తో బాల్య వివాహాల నిర్మూల నకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సి పల్ జి. మౌనిక, ఉపాధ్యాయులు ఎం.స్వప్న, జే సునీత, ఈ ప్రణీత, బి సరిత, 810 మంది విద్యార్థులు ఉన్నారు.



# 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**52 సెంటర్లలో 10106 పరీక్షలు రాయనున్న విద్యార్థినీ విద్యార్థులు**

**పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతా లలో గుంపులు గుంపులుగా తిరగడానికి అనుమతి లేదు**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జరిగే పదవ తరగతి పరీక్షల ఈనెల 21వ తారీకు నుండి ఏప్రిల్ నాలుగవ తారీకు వరకు 52 సెంటర్లలో 10106 విద్యార్థి నీ విద్యార్థులు పరీక్షలను రా యనున్నారు. ఈ సందర్భంగా పోలీసు ముఖ్య కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ ( 1 44 సెక్షన్) అమలులో ఉం టుందని తెలిపారు. కావున పరీక్షా కేంద్రాల 200 మీటర్ల వరకు ఎవరు గుమికూడి ఉం డకూడదని సూచించారు.



పరీ క్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎలాంటి సభలు, సమావేశా లు, ర్యాలీలు, మైకులకు, డీజే లతో, ఊరేగింపులకు, ధర్నాల కు, ప్రచారాలకు అనుమతులు లేవని తెలియజేశారు. పరీక్ష సమయంలో పరిసర ప్రాంతాల లో ఇంటర్నెట్ సెంటర్లు, జిరా క్స్ దుకాణాలను మూసివేసి ఉంచాలని తెలిపారు. పట్టణం లో విద్యార్థులకు ఎలాంటి ట్రా ఫిక్ సమస్య తలెత్తకుండా ట్రా ఫిక్ సిబ్బంది ద్వారా బందోబ స్తు ఏర్పాటు చేయడం జరిగిం ది అని తెలిపారు. ప్రశ్న పత్రా లు అందజేయు క్రమంలో సరై న బందోబస్తు ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు. పరీ క్ష పూర్తి అయి, తిరిగి జవాబు పత్రాలు వెళ్లే వరకు బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలి పారు. పట్టణంలో, జిల్లా వ్యా ప్తంగా స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ద్వారా నిఘాను ఏర్పాటు చే యడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణం లో పరీక్షా కేంద్రాల వద్ద బందో బస్తు ఏర్పాటు చేయడం జరి గిందని తెలిపారు. ఎలాంటి అ త్యవసర సమయంలోనైనా పో లీసు పెట్రోలింగ్ పార్టీలు గస్తీ నిర్వహిస్తూ ఉంటాయని, లేని చో డయల్ 100 ను వినియో గించుకోవాలని సూచించారు.

# రాజీవ్ యువ వికాస పథకంను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా అన్ని కులాల వా రికి స్వయం ఉపాధి కల్పించేం దుకు 400000/- వరకు ఆర్థిక సహాయం అందిస్తోందని, దీని లో కనీసం 60%-80% సబ్సిడీ కూడా అందిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుదవారం తెలిపారు. ఏ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**దరఖాస్తు కు కావాల్సినవి**

ఆధార్, కుల, ఆదాయ ధ్రువీ కరణ పత్రాలు తప్పనిసరి అని (అన్ని కులాల వారికి ), పాన్ కార్డు, పాస్ పోర్ట్ ఫోటో, లబ్ధి దారుడి ఫోన్ నంబర్ తప్పని సరి పరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒక రేషన్ కార్డు లోని సభ్యులలో ఒకరికి మా త్రమే అవకాశం కాగలదని ఆయన పేర్కొన్నారు.

**ఉపాధి అంశాలు :**

**ఏ.వ్యవసాయ అంశాలు**

1.ఎద్దుల బండ్లు
2.ఆయిల్ ఇంజిన్
3.పంప్ సెట్
4.ఎయిర్ కంప్రెషర్
5.పత్తి సేకరణ యంత్రం
6.వేరుషనగ మిషన్
7.వర్మీ కంపోస్ట్
8. ఆయిల్ ఫామ్ పంట

**ఏ.పశుపోషణ**

1. గేదెలు
2. ఆవులు
3. డైరీ ఫారం
4. కోడిగుడ్ల వ్యాపారం
5. చేపల వ్యాపారం
6. మేకల పెంపకం
7. పాల వ్యాపారం
8. పౌల్ట్రీ ఫారం
9. గొర్రెల పెంపకం

**ఏ. సొంత వ్యాపారం**

1. ఎయిర్ కూలర్ల వ్యాపారం
2. స్టీల్ సామాన్ల వ్యాపారం
3. ఆటోమొబైల్ షాపు
4. బేకరీ షాపు
5. గాజుల దుకాణం
6. హెయిర్ కటింగ్ షాపు
7. బుట్టల తయారీ షాపు
8. బ్యూటీ పార్లర్ షాపు
9. జనరల్ స్టోర్
10. ఇటుకలు తయారీ వ్యాపారం
11. డిష్ టీవీ ల ఏర్పాటు
12. వడ్రంగి షాపు
13. సీసీ కెమెరాల రిపేర్ షాప్
14. ఎలక్ట్రిక్ షాపు
15. ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కేంద్రం వైరింగ్ కేంద్రం
16. మగ్గం టైలరింగ్
17. చెప్పులు అమ్మే దుకాణం
18. పండ్ల వ్యాపార కేంద్రం
19. పండ్ల రసాల దుకాణం
20. బట్టల దుకాణం
21. కిరాణం జనరల్ స్టోర్
22. జనరేటర్ షాప్
23. గిఫ్ట్ ఆర్టికల్ షాప్
24. బంగారు నగల దుకాణం
25. పిండి గిర్ని కేంద్రం
26. హెూటల్ ఏర్పాటు
27. ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు
28. ఐరన్ బిజినెస్
29. లేడీస్ కార్నర్
30. లాండ్రీ షాపు డ్రై క్లీనింగ్
31. పేపర్ ప్లేట్ల తయారీ
32. లైట్స్ డెకరేషన్ సౌండ్ సిస్టం
33. అగరబత్తుల తయారీ
34. మినీ సూపర్ బజార్
35. మెడికల్ అండ్ జనరల్ స్టోర్
36. ఆటో టిఫిన్ సెంటర్
37. మోటార్ మెకానిక్
38. మోటార్ అండ్ పైప్ లైన్
39. మటన్ షాపు
40. పాన్ షాపు
41. పేపర్ బ్యాగుల తయారీ
42. ఫోటో అండ్ వీడియో షాపు
43. పిండి గిర్ని
44. ఫిల్టర్ వాటర్ కేంద్రం
45. రెడీమేడ్ బట్టల దుకాణం
46. చీరల వ్యాపారం
47. స్లాబ్ కటింగ్ మిషన్
48. స్ప్రే పెయింటింగ్ మిషన్
49. స్టీల్ అండ్ సిమెంట్
50. స్టిచింగ్ మిషన్
51. సప్లయర్స్ షాపు
52. మిఠాయిల షాపు
53. టైలరింగ్
54. వెల్డింగ్ షాపు
55. వాటర్ సర్వీసింగ్ సెంటర్
56. కూరగాయల వ్యాపార షాపు
57. టిఫిన్ అండ్ టీ షాప్
58. టీవీ మెకానిక్ షాప్
59. సెల్ ఫోన్ రిపేర్ షాప్
60. సిమెంటు ఐరన్ షాపు
61. సెంట్రింగ్ పరికరాల షాపు
62. చెప్పుల తయారీ షాపు
63. చికెన్ సెంటర్
64. బట్టల వ్యాపారం
65. కాఫీ హెూటల్
66. కాంక్రీట్ మిల్లర్స్ పరికరాలు
67. కూల్ డ్రింక్ షాప్
68. క్రేన్
69. కర్రీస్ పాయింట్
70. సైకిల్ మెకానిక్
71. వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటు
72. డీజిల్ ఆటో
73. డిజిటల్ కెమెరా షాపు
74. సెటప్ బాక్స్ ల ఏర్పాటు
75. కూరగాయల దుకాణం

తదితర వాటికి దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ : 05/04/2025 అని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగపరచుకోవాలన్నారు.

# బీసీ రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం





### కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాస రెడ్డి
### జైనథ్, బేల మండలాల్లో పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు
### ముఖ్యమంత్రి, మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం నిజంగా చా రిత్రాత్మక నిర్ణయమని ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ని యోజకవర్గ ఇంచార్జి కంది శ్రీ నివాస రెడ్డి అన్నారు. బీసీ రి జర్వేషన్ బిల్లుకు రాష్ట్ర శాస నసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ జైనథ్ మండలకేంద్రంలో పార్టీ శ్రేణుల తో కలిసి బుధవారం సంబరా లు జరుపుకున్నారు. ఈ సం దర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలా భిషేకం చేశారు. ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ చేస్తానని హామీ ఇచ్చారని, ఆ ప్రకారం గా నే దేశంలోనే మొట్ట మొద టి సారిగా రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టి ఆదర్శంగా నిలి చారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వెలువరిం చిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడు నెలల్లోనే శాస న ప్రక్రియను పూర్తి చేసిందని, 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జ రుగుతున్న పోరాటానికి న్యా యం చేకూర్చిందని అన్నారు. అనేక ప్రజా సంక్షేమ పథకాల తో ప్రజాపాలన సాగిస్తున్న కాం గ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అం డగా నిలబడి ఆశీర్వదించాల ని కంది శ్రీనివాస రెడ్డి ప్రజల్ని కోరారు. అదేవిధంగా బేల మం డలకేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు మి న్నంటాయి. సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలు చేపట్టి ప్రభుత్వ నిర్ణయాన్ని హ ర్షించారు. రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశా రు. తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు రిజర్వేషన్ 42 శాతం పెం చుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం శు భపరిణామమని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలప డం, దశాబ్దాలుగా ఎదుర్కొం టున్న సమస్యకు పరిష్కారం చూపడం అభినందనీయ మ న్నారు. అంతకుముందు డప్పు కొట్టి ఉత్సాహపరిచారు. ఈ కా ర్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాం తన్ రావు నాయకులు నాగర్క ర్ శంకర్, దాసరి ఆశన్న, రాంరె డ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అ ల్లూరి అశోక్ రెడ్డి, దేవదాయ శాఖ కమిటీ చైర్మన్ రూకేష్ రెడ్డి, గడ్డం జగదీశ్వర్ రెడ్డి, వెంక న్న యాదవ్,బద్దం భగవాండ్లు, మాజీ ఎంపీటీసీ వెంకన్న, అశో క్, బద్దం సురేష్, కొడిచెర్ల లస్మ న్న, ఏ.ఎం.సీ డైరెక్టర్ ఎల్మ రాం రెడ్డి, కప్రి లింగారెడ్డి, తదితరు లు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంత వరకు ఆదిలాబాద్ సిసిఐ పరిశ్రమ కొరకు పోరాడుతా

## మాజీ మంత్రి జోగు రామన్న





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** ప్రాణం ఉన్నంతవరకు సీసీఐ పరిశ్రమ ఏర్పాటుకై పోరాటం చేస్తానని జిల్లా వాసుల చిరకా ల ఆకాంక్ష అయిన సిసిఐ పు నరుద్ధరనపై కేంద్రం ప్రస్తుత పా ర్లమెంట్ సమావేశాల్లోనే స్ప ష్టమైన హామీని ప్రకటించాలని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జి ల్లా అధ్యక్షులు జోగురామన్న డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ పు నరుద్ధరనే ధ్యేయంగా సి సి ఐ సాధన కమిటి ఆధ్వర్యంలో తలపెట్టిన రిలే నిరాహార దీక్ష లను బుధవారం ఆయన ప్రా రంభించారు. పట్టణంలోని కలె క్టరేట్ కార్యాలయం ఎదుట రి లే నిరాహార దీక్షలను ప్రారం భించగా నేతలు నినాదాలతో హెూరెత్తించారు. సిసిఐ ఫ్యాక్టరీ ఆవశ్యకత, కేంద్రం అవలంబి స్తున్న విధానాలు, స్థానిక ప్రజా ప్రతినిధుల వైఖరిపై నేతలు సు దీర్ఘంగా చర్చించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఫ్యాక్టరీ పునరుద్ధరణకు నిధు లు కేటాయించాలని, నేతలు ముక్త ఖంటంతో డిమాండ్ చే శారు. ఈ మేరకు మాజీ మం త్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షు లు జోగురామన్న మాట్లాడు తూ జిల్లా ప్రజల చిరకాల ఆ కాంక్ష అయిన సిసిఐ పునరు ద్ధరనకు గానూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో అనేక మా ర్లు కేంద్రానికి విన్న వించామని, కేంద్ర మంత్రులను పలు దఫా లుగా కలిసినా ఎటువంటి స్పం దన రాలేదన్నారు. ఫ్యాక్టరీ పు నః ప్రారంభం పై బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు అసత్య ప్రచారా లు చేయడం ఇకనైనా మాను కోవాలని, కేంద్రం స్పష్టమైన హా మీని ప్రకటించే లా చూడాలని హితవు పలికారు. ప్రస్తుత పా ర్లమెంట్ సమావేశాల్లోనే సిసిఐ పునరుద్ధరణకు నిధులు కేటా యించాలని,కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అభి వృద్ధిపై కేంద్రం చిత్త శుద్ధిగా వ్య వహరించడం లేదని మండి పడ్డ ఆయన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఫ్యాక్టరీ ని తుక్కు కింద అమ్మే సే టెండర్ ను ప్రకటించడం ఎం తమేరకు సమంజసమని ప్ర శ్నించారు. ఇప్పటికైనా ఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీలు ఈ విష యంపై దృష్టి సారించాలని, అవసరమైతే అఖిలపక్షం తర పున వారితో కలిసి కేంద్ర మం త్రులను కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ ధర్నాలో సాధన కమిటీ కన్వీ నర్ దర్శనాల మల్లేష్, కో కన్వీ నర్ విజ్జగిరి నారాయణ, వెం కట్ నారాయణ, లంక రాఘవు లు, అరుణ్ కుమార్, ముడు పు ప్రభాకర్ రెడ్డి, కస్తాల ప్రేమల, లోకారి పోశెట్టి,జగన్ సింగ్, ఈశ్వర్ దాస్, అల్లల్ అజేయ్, స్వరూప,తదితరులు పాల్గొ న్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధించడం మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ

### ఏడవ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష విరమణ



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** ఎస్సీ వర్గీకరణ సాధించడం మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమేనని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ స్పష్టం చేశారు. గత వారం రోజులుగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపడు తున్న రిలే దీక్షలు బుధవారం విరమించారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో బుధ వా రం అదిలాబా ద్ జిల్లా కేంద్రం లో కలెక్టర్ కార్యాలయం ముం దు ఆరెల్లి మల్లేష్ మాదిగ మా ట్లాడుతూ 1994 ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే చిన్న కు గ్రా మములో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఏర్పడిన ఎమ్మా ర్పీఎస్ దండోరా ఉద్యమం గత 30 సంవత్సరాలుగా ఈ దేశ చరిత్రలో ఒక సాంఘిక ఉద్య మం, సమాన రిజర్వేషన్ల వా టా కోసం అలుపెరుగని పోరా టం చేసి రెండుసార్లు అమలు చేయించుకొని కొన్ని సాంకేతిక కారణాలవల్ల కోర్టులో కొట్టివే యడం వల్ల, మళ్లీ తిరిగి అదే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఏడుగురు ధర్మా సనంతో కూడిన న్యాయస్థానం ఆగస్టు 1న 2024 నాడు రా ష్ట్రాలకు అధికారం ఇస్తూ తీ ర్పు ఇవ్వడం జరిగిందని,ఈ పోరాటం న్యాయబద్ధమైనదని అన్ని రాజకీయ పక్షాలు, వామ పక్షాలు వామపక్షాలు ప్రజాసం ఘాలు, మేధావులు ప్రజాస్వా మ్యవాదులు ముక్తకంఠంతో మద్దతు ప్రకటించారు.ఈరోజు సుప్రీంకోర్టు తీర్పు మేరకు రా ష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం తెలపడం జరి గిందని అన్నారు.ఈ పోరాటా న్ని మూడు దశాబ్దాలుగా నడి పిన మందకృష్ణ మాదిగ, ఈ ఉద్యమంలో ఎందరో మంది అ మరుల త్యాగాలు, వేలు లక్షల మంది కార్యకర్తల శ్రమ, ఒకవై పు ఉంటే వేసిన కండువ తీయ కుండా ఎన్నిరకాలు వివిధ రా జకీయ పార్టీలు ప్రలోభాలు పె ట్టిన వివిధ ప్రభుత్వాలు ఉద్య మాన్ని చీల్చడం కానీ అణిచి వేయడం కోసం, అలాగే మంద కృష్ణ మాదిగను జైల్లో పెట్టి ఇ బ్బందుల గురి చేసినా కూడా, ఏనాడు తాను ఎంచుకున్న ల క్ష్యమైనటువంటి వర్గీకరణ సా ధనే అమరులకు నిజమైన ని వాళులు అని నమ్మి దృఢ సం కల్పంతో, తన జీవితాన్ని దార పోసి, దండోరా ఉద్యమాన్ని న డుపుతూ, సమాజంలో అనేక సామాజిక ఉద్యమాలకు పునా దులు, ప్రభుత్వ మెడలు వంచి విజయాలు సాధించిన చరిత్ర కూడా మందకృష్ణ మాదిగ కి ఉన్నదని పేర్కొన్నారు.ఇలాంటి నేపథ్యంలో వర్గీకరణ సాధించ డం కేవలం మందకృష్ణ మాది గ పోరాటం ద్వారానే సాధ్య మైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు యావత్ మాదిగ ఉప కులాల ప్రజలం దరూ మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తూ, అమరులకు నివాళులర్పించా ల్సిందిగా ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు. ఎ మ్మార్పీఎస్ సీనియర్ నాయకు లు సందూరి వినయ్ సాగర్ మాదిగ, ఆరేపల్లి గణేష్ మాది గ, మాదిగ ఉద్యోగుల జిల్లా నా యకులు, కొల్లూరి శంకర్ మా దిగ, గుర్రాల అశన్న మాదిగ, టౌన్ ఇన్చార్జి మడిపల్లి మనోజ్ మాదిగ, రూరల్ మండలం ఇ న్చార్జి తరుడి శంకర్ మాదిగ, నాయకులు పెద్దింటి సూర్య ప్ర సాద్, మురళి, గణేష్ నవీన్ రాకేష్ తదితరులు పాల్గొన్నా రు.



## పేద కుటుంబం పెళ్లికి అండగా నిలిచిన

# ఆదివాసి మహిళలు

**బజార్ హత్నూర్ మార్చి 19, (ప్రజా జ్యోతి)** ఆదివాసి మారుమూల గిరిజన గ్రామంలో అక్కడి ఆడపడు చుల నిర్ణయం అద్భుతం. వారి కి వచ్చిన ఆలోచన హ్యాట్సాఫ్. బజార్హత్నూర్ మండలంలోని అనంతపూర్ (పంగిడి) గ్రామా నికి చెందిన సిడాం అనుసా య, ఆశోక్ దంపతుల కుమారి పెండ్లికి గ్రామ కుటుంబాల ఆడ పడుచులు రూ.22 వేలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలి చారు. గ్రామంలో జరగబోయే పెళ్లిళ్లలో (ఆయిరీ) కట్న కాను కలను నిషేధించడంతో ఆ గిరి జన ఆడపడుచుల నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు అభినందిస్తున్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ సిడాం హీరాలాల్, మ హాజన్ కోరెంగ భీంరావ్, దేవారి ఆత్రం జంగు, సిడాం మన్కు, సిడాం గుణ్వత్ రావ్, సిడాం సంభు, సిడాం హీరాబాయి మాజీ ఎంపిపి, సిడాం సారు క,సిడాం లక్ష్మీ బాయి, కోరెంగ గందారిబాయి, గ్రామస్థులు త దితరులు పాల్గొన్నారు.

# గోండు గోవారిలను ఎస్టీలో చేర్చాలి

## స్పీకర్‌కు ఎమ్మెల్యే పాయల శంకర్ వినతి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజా జ్యోతి)** జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న గోండు గోవారిలు తెలంగా ణ రాష్ట్రంలో ఏ కులంలోనూ చేర్చకపోవడంతో అనేక ఇబ్బం దులు పడుతున్నామని, తమ ను ఎస్టి సామాజిక వర్గంలో చే ర్చాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో కోరారు.జిల్లాకు చెందిన గుండు గోవారిల సంఘ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పాయల శంకర్ స్పీ కర్ కు వినతి పత్రం ఇచ్చారు. తమ కులాన్ని జాబితాలో చే ర్చకపోవడంతో తమ పిల్లలు చదువుకోలేకపోతున్నారని ఆ యనకు వివరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సైతం కలిసి వారు వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయంపై తాము చర్చించి సరైన న్యాయం చేకూరేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.



